కర్నూలు | నంద్యాల
వార్త
10 నవంబర్ , 2024 ఆదివారం పేజీలు 4

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఎన్నికల అధికారిస్రబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఆదోని,నవంబరు 9,ప్రభాతవార్త
ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలోని పోలింగ్ కేంద్రం 133,134,135,136సాయి కళాశాలలోని పోలింగ్ కేంద్రం 233,235,239,240,241ఎస్సి హాస్టల్‌లోని పోలింగ్ కేంద్రం,251,252,253,254 మదిరె గ్రామంలోని పోలింగ్ కేంద్రం 23,24,25,26,27పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఎన్నికల అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025లో భాగంగా నవంబరు 9,10వ తేదీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం నియోజకవర్గంలో ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా జనవరి 1 2025న 18సం॥లు నిండిన ప్రతిఒక్కరు ఓటరు నమోదుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఓటరు తొలగింపు కోసం పేరు,చిరునామా,మార్పు కొరకు బిఎల్ఓలకు దరఖాస్తు/అర్జీ చేసుకోవచ్చన్నారు. కావున ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

శ్రీశైలంను పర్యాటక కేంద్రంగా.. తీర్చిదిద్దుతాం

నదుల అనుసందనంతో రాయలసీమను-రతనాల సీమ చేస్తా: ముఖ్యమంత్రి

శ్రీశైలంను పర్యాటక కేంద్రంగా .. తీర్చిదిద్దుతామని ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.శనివారంనాడు విజయవాడ ప్రకాశం బ్యారేజ్ పున్నమీ ఘాట్ నుంచి సి-ప్లేన్‌ను నూతనంగా ప్రారంబించి అక్కడి నుండి ముఖ్యమంత్రి,కేంద్ర విమానయనాశాఖ మంత్రి రామ్మెహన్ నాయుడుతో కలసి శ్రీశైలంకు రెండు గంటలకు చేరుకున్నారు. శ్రీశైలం పాతళంగంగ వద్ద బోటింగ్ పాయింటు వద్ద సి-ప్లేన్ విజవంతంగా ల్యాండు కావడం జరిగింది.అక్కడ రాష్ట్ర మంత్రలు ఎన్ఎండి ఫరూక్,బిసి జనార్ధన్‌రెడ్డి,కందూల దుర్గేష్, ఆనంనారాయణరెడ్డి,నంద్యాల జిల్లా కలేక్టర్ రాజకుమారి గణియా,జెసి విష్ణుచరణ్,జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా,నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి,శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్య్ బుడ్డారాజశేఖర్‌రెడ్డి,గౌరి చరితారెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి తదితరులు ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు.

శ్రీశైలం,నవంబర్09,ప్రభాతవార్త :
అనంతరం శ్రీశైలం పాతళగంగలో సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం పాతళగంగ నుండి ఏపి టూరిజం తీగమార్గంన పైకి రావడం జరిగింది.అక్కడి నుండి శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దర్శనంనుకు రోడ్డు మార్గం కాన్వయ్‌లో వెళ్లడం జరిగింది.దర్శననాంతరం పర్యటకశాఖ తీగమార్గం వద్దకు చేరుకోని అక్కడ విలేఖర్లతో మాట్లడటం జరిగింది.ఇక్కడ ఈ రోజు అతిముఖ్యమైన కార్యక్రమం ప్రారంబించడం జరిగిందన్నారు. పరమశివుని 12 జ్యోతిర్లింగలలో శ్రీశైలం ఒకటి అన్నారు.ఈ రోజు సి-ప్లేన్‌ను ప్రకాశం బ్యారేజ్ నుండి శ్రీశైలంకు తీసుకురావడ జరిగిందని తెలిపారు.ఈ రోజు శ్రీశైలంలో దర్శనం చేసుకోని మళ్లి వివిద ప్రాంతాలకు సజావుగా వేళ్లే పరిస్థితి వస్తుందన్నారు.ఒక పవిత్రమైన పుణ్యక్షేత్రం కనకదుర్గమ్మ తల్లి విజయవాడ అక్కడ నుండి ఇంకోక దివ్యక్షేత్రం పరమశివుని క్షేత్రం శ్రీశైలం అన్నారు.ఈ రెండు ప్రాంతాలను కలపడం చాల అదృష్టంగా బావిచడం జరుగుతుందని చెప్పారు.శ్రీశైలం దక్షణ బారతదేశంలో శైవక్షేత్రం ఈ క్షేత్రాన్ని దక్షణకాశీగా పిలుస్తారు అన్నారు. నల్లమల్ల కొండల్లో భ్రమరాంబదేవి,మల్లికార్జునస్వామి స్వయంబుగా కొలువైఉన్నారని ప్రతి ఒక్కరి నమ్మకం,విశ్వాసం అన్నారు.శ్రీశైలక్షేత్రం ఓ దివ్యక్షేత్రం ఇక్కడ పర్యాటక రంగంను కూడా ప్రమోట్ చేయాడాని అనుకూలంగా ఉందని చెప్పారు.తుమ్మలబైలు టైగర్ సఫారిగా తయారు చేసుకోవాడానికి అవకాశం ఉందని అన్నారు.ఈ శ్రీశైలం ప్రాంతంలో వన్యప్రాణుల అభయారణ్యంగా ఉందని ఇక్కడ అటవీ జంతువులు చాల ఉన్నాయి ఇవి పర్యాటకులకు ఆసక్తి కలిగించడమే కాకుండా ఇక్కడ ఓక ప్రత్యేకత ఉండే అవకాశం ఉందని తెలిపారు. దేశంలోనే శ్రీశైలం డ్యాం ఓక పెద్ద డ్యాం పర్యటకులు ఎక్కువగా వస్తారు అన్నారు.ఓక ప్రక్క శ్రీశైలం రోఫ్‌వే దినిని నేనే ప్రారంబించాను.ఇప్పుడు నేనే చూసాను ఓక అద్భుతమైన అనుభూతి నాకు కూడ కలిగిందన్నారు.సి-ప్లేన్ ఎక్కిన తరువాత విజయవాడ నుండి శ్రీశైలంకు 40నిమిషాల్లో ఇక్కడికి రావడం జరిగిందన్నారు.ఓక అహ్లదకరమైన ప్రకృతి మధ్య దిగే అవకాశం వచ్చిందన్నారు. ఈ రోజు నేను ప్రయాణం చేయడం ఓ క్రొత్త అనుభూతి అన్నారు.తిరుమల ఓక పవిత్రమైన దివ్యక్షేత్రం,శ్రీశైలం ఇంకోక పవిత్రమైన దివ్యక్షేత్రం ఇలాంటి వాతవరణం ఎక్కడ దొరకదని అన్నారు.2017వ సంవత్సరంలో ప్రసాదం స్కిం క్రింద 47 కోట్లును తీసుకురావడం జరిగిందని అప్పట్లోనే దినిని ఓక స్పిర్చువల్ సెంటర్‌గా,ఓక టూరిజం సెంటర్‌గా చేయాలని ముందుకుపోవడం జరిగిందని వివరించారు.శ్రీశైలం అబివృద్ధికి మంత్రులతో కమీటి ఏమ్మేల్య్‌ల సలహాలు తీసుకోని అటవి,దేవదాయశాఖ,కలేక్టర్లు అందరు కూర్చోని దీనికి ఓక మాస్టర్‌ప్లాన్ తయారు చేయడం జరుగుతుందని పేర్కన్నారు.దీనిని అబివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది త్వరలోనే నివేదికలు సమర్పిస్తారని అ నివేదికల అధారంగా చేసుకోని సుండిపెంటను కూడా నివాస యేగ్యంగా తయారుచేస్తు తిరుమల-తిరుపతి దేవస్థానం మాదిరిగా చేయలని అలోచన చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ ఏ అవకాశాలు వచ్చిన మొదటిగా స్థానికులకే ఉధ్యోగ,ఉపాది అవకాశాలు వచ్చే విధంగా చేయడం జరుగుతుందని చెప్పారు.గండికోట ప్రపంచంలో టాప్ టేన్ ప్లేసెస్‌లో ఇది ఓక ప్లేస్ అన్నారు.గోప్ప వారసత్వలను ప్రదర్శించే దేవాలయాలు, మసీదు,దాన్యగారం అవే కట్టడాలు ఇప్పటికి ఉన్నాయని తెలిపారు.గండికోటలో కూడా సి-ప్లేన్ అపరేషెషన్స్ ఉంటాయని స్పష్టం చేసారు.మన రాష్ట్రంలో ఓక అద్భుతమైన పుణ్యక్షేత్రాలు ఉన్నాయని అన్నారు.వేరే ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చే విధంగా ప్లాన్ చేయడం జరుగుతుందని టూరిజంకు నెంబర్ అఫ్ 7స్టార్స్,5స్టార్స్ హోటల్స్‌ను ప్రమోట్ చేయడం జరుగుతుందని వ్యాక్యనించారు.అన్నింటి కంటే ఎక్కవ ఎంప్లాయ్‌మెంటు ఇచ్చేది అంటే టూరిజం అన్నారు.రాష్ట్రంలో కూడా మీరు చూస్తే ఐదు సంవత్సరాల అబివృద్ధి అగిపోయింది విధ్వంసం జరిగిందని కూర్చోని అలోచించే సమయం కూడా లేకపోయిందని అన్నారు.నేను నాల్గవ సారి ముఖ్యమంత్రిని నా జీవితంలో చాల సార్లు నేను ఆధ్యయనం చేసుకున్నాకాని మూడుసార్లు ముఖ్యమంత్రిని అయినప్పుడు ఇన్ని ఇబ్బందులు రాలేదన్నారు.

• వివరాలు 2లో

ఇవేమి అంగన్‌వాడి.. కేంద్రాలు సారూ..!

- : అటకెక్కిన స్త్రీ శిశుసంక్షేమం
- : తలుపులు తీయని అంగన్‌వాడి కేంద్రాలు
- : సెలవు లేకపోయినప్పటికి బంద్ చేసిన నిర్వహకులు
- : హాజరు కాకున్నా వందశాతం హాజరుగా రికార్డులలో నమోదు
- : కేంద్రాలను గాలికి వదిలేసిన ఐసిడిఎస్ అధికారులు
- : ఆడింది ఆట పాడింది పాటగా వ్యవహరిస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలు

ప్యాపిలి నవంబరు9 ప్రభాతవార్త:
ప్రజా సమూహంగా ఉన్న సమాజంలో అన్ని వర్గాల ప్రజలు జీవిస్తున్నారు. పసిపిల్లల నుండి వృద్దుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు, పాలకులు అనేక పథకాలను రూపోందించి కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తున్నారు. అయితే అమలులో మాత్రం పాలకులు, అధికారుల నిర్లక్ష్యం తాండవిస్తోంది. సంక్షేమం కోసం కేటాయిస్తున్న నిధులు బూడిదలో పోసిన పన్నీరులా మారుతున్నాయి. స్త్రీ, శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమశాఖను ఏర్పాటు చేసి పర్యవేక్షణ కోసం కార్యాలయాలను ఏర్పాటు చేసి అధికారులకు లక్షలాది రూపాయలను జీతాలుగా చెల్లిస్తున్నప్పటికి సంక్షేమం మాత్రం అందని ద్రాక్షలా ఊరిస్తోంది. స్త్రీ శిశు సంక్షేమం కోసం కోట్లాది రూపాయలను కేటాయించి ఏర్పాటు చేసిన అంగన్‌వాడి కేంద్రాలు మొక్కుబడి కేంద్రాలుగా మారాయి. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు విద్య, గర్భిణి, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో గ్రామ గ్రామాన అంగన్‌వాడి కేంద్రాలను ఏర్పాటు చేసింది. అంగన్‌వాడి కేంద్రాలలో అద్వాన్నంగా మారిన పనితీరుపై ప్రభాతవార్త కథనం. ప్యాపిలి మండలంలోని అంగన్‌వాడి కేంద్రాలలో నిర్వహకులు ఆలసత్వాన్ని పాటిస్తున్నారు. పలు గ్రామాలలో అంగన్‌వాడి కేంద్రాలలో పిల్లలు లేకపోవడం శోచనీయం. మండల పరిధిలోని పిఆర్.పల్లి గ్రామంలో ఒక అంగన్‌వాడి కేంద్రాన్ని బంద్ చేశారు. రెండవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినమైనప్పటికి అంగన్‌వాడి కేంద్రాలకు వర్తించదు. కాని పిఆర్.పల్లె అంగన్‌వాడి కేంద్రం నిర్వహకులు మాత్రం సెలవును పాటించారోమో అంగన్‌వాడి కేంద్రం తలుపులకు తాళం వేశారనే చమత్కరాలు ప్రజలు వినిపించారు. అంగన్‌వాడి కేంద్రాలను సరిగ్గా పని చేయడం లేదని గ్రామస్తులు చెపుతున్నారు. బాలింతలు, పిల్లలు రాకపోయినప్పటికి హాజరు పట్టిలో మాత్రం వందశాతం హాజరును నమోదు చేస్తున్నారనే పిర్యాదులు ఉన్నాయి. అంగన్‌వాడి స్కూల్‌కు వచ్చిన పిల్లలకు కూడ..

• వివరాలు 2లో

బెల్ట్‌షాప్‌ల పై ఎక్సైజ్ శాఖ నియంత్రణ ఏది..!?



- ఆలూరులో వీధికొక బెల్ట్‌షాప్
- మందుబాబుల ఊపు
- బెల్ట్‌షాప్‌లతో వైన్‌షాప్ గిరాకీ ఫుల్
- మందుబాబుల జేబుల చిల్లు
- బెల్ట్‌షాపుల్లో బాటిల్ పై రూ.5 నుండి రూ.10లు అధికంగా వసూళ్లు
- బార్‌అండ్ రెస్టారెంట్లను తలపిస్తున్న వైన్‌షాప్‌లు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు

ఆలూరు రూరల్, నవంబర్9, ప్రభాతవార్త:
ఆలూరు పట్టణంలో రెండు వైన్‌షాప్‌లు ఏర్పాటయ్యాయి. ఇందులో ఆలూరు రూరల్ ప్రాంతాల్లో ఈసారి ప్రైవేట్ వైన్‌షాప్‌లు రావడంతో పల్లెల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్‌షాప్‌లు వెలిశాయి. అడుగడుగునా, వీధి వీధినా పల్లెల్లో బెల్ట్‌షాప్‌లు దర్శనమిస్తున్నాయి. మద్యం బాటిళ్లు విక్రయించడమే కాకుండా కొన్ని చోట్ల పల్లెల్లో రాత్రి సమయంలో సిట్టింగ్‌లు ఏర్పాటు చేస్తూ మందుబాబుల జేబులను చిల్లు చేస్తున్నారు. పల్లెల్లో మంచి నీళ్ల బాటిళ్లు అమ్ముతున్నట్లు బెల్ట్‌షాప్‌లు మద్యం విక్రయిస్తుంటే ఎక్సైజ్‌శాఖ అధికారుల నిఘా పర్యవేక్షణ ఎంత ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఇందులో ప్రధానంగా అరికెర రోడ్డులో వెలసిన వైన్‌షాప్ ఆయన వాహనాన్ని ఎక్సైజ్ అధికారులకు లీజుకు ఇవ్వడంతో ఎక్సైజ్ అధికారులు కూడా ఆ వైన్‌షాప్ వైపు కన్నెత్తి కూడా చూడడంలేదు. ప్రధానంగా ఆయనకు కర్ణాటకలో ఒక బార్ అండ్ రెస్టారెంట్ ఉంది. అయితే అక్కడ దొరికే కొన్ని మద్యం బ్రాండ్ల ధరలు ఏపీలో కన్నా అధికంగా ఉండడంతో ఆంధ్రలో దొరికే ఆ మద్యం బ్రాండ్లు తన బార్ అండ్ రెస్టారెంట్‌కు తరలించి ఎక్కువ ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. కర్ణాటకలో దొరికే చీప్ లిక్కర్లు ఆంధ్రకు తరలించి రూరల్‌లో ప్రాంతాల్లో ఉన్న బెల్ట్‌షాప్‌లకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో ఎక్సైజ్‌శాఖ అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేసినా వారి పై ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడం గమనార్హం. అయితే ప్రభుత్వం వైన్‌షాప్‌ల పక్కన ఎటువంటి సిట్టింగ్‌కు అనుమతి ఇవ్వకపోయిన వైన్‌షాప్‌ల యజమానులు మాత్రం బార్‌అండ్ రెస్టారెంట్లను తలపించేలా సిట్టింగ్ రూమ్‌లను ఏర్పాటుచేసి మద్యం బాటిళ్ల పై ఎక్కువ డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే రహదారులకు 500మీటర్ల దూరం ఉండాలన్న నిబంధన, అలాగే గుడి, బడులకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలన్న నిబంధన ఉన్నా కూడా ఇక్కడ మాత్రం ఈ వైన్‌షాప్‌కు అలాంటివేమి వర్తించవు. ప్రధానంగా ఈ రోడ్డులోని వైన్‌షాప్ దగ్గర మారెమ్మ గుడి అలాగే మేనేజ్‌మెంట్ హాస్టల్, గర్ల్స్ మెనేజ్‌మెంట్ హాస్టల్, డిగ్రీ కళాశాల ఉన్నా కూడా ఎక్సైజ్ అధికారులకు మాత్రం ఇవేమి కనిపించలేదా అంటూ ఇటు భక్తులు అటు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్‌శాఖ అధికారులు ఈ వైన్‌షాప్‌ను మరోచోటుకు తరలించి పల్లెల్లో బెల్ట్‌షాప్‌లు లేకుండా నియంత్రించాలంటూ కొంత మంది రూరల్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- మైనర్ డ్రైవింగ్ చేసిన వారికి కౌన్సిలింగ్...లఘు చిత్రాల ద్వారా అవగాహన : జిల్లా ఎస్పీ

కర్నూలు విద్య, నవంబర్ 9, ప్రభాతవార్తః
ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాదవ్ అన్నారు. ఈసందర్భంగా శనివారం కర్నూలు కొత్తపేట దగ్గర ఉన్న ఆధునీకరించిన ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ట్రాఫిక్ అవగాహన మరియు కౌన్సింగ్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టెందుకు ప్రతేక దృష్టిపెట్టామన్నారు. ప్రమాదాలు తగ్గించేందుకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు ఆటోడ్రైవర్లు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తు ఆటో డ్రైవర్లు తమ భద్రతకు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆటో డ్రైవర్లందరు తప్పని సరిగా ఆటోల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని ఏవరైతే లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే మైనర్ల తల్లిదండ్రులను పిలిపించి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌చేత ట్రాఫిక్ రూల్స్ గురించి లఘు చిత్రాల ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కర్నూలులో 5 వేలకు పైగా ఆటోలు ఉన్నాయన్నారు. ప్రతి ఆటోకు పోలీస్ గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్డుప్రమాదాలు, నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. ఎక్కడైనా అనుమానస్పద కార్యకలాపాలు జరిగినా డయల్ 112కు గాని, డయల్ 100 గానీ పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దిన్, కర్నూలు పట్టణ సిఐలు రామయ్యనాయుడు, నాగరాజు రావు, మురళీధర్‌రెడ్డి, మధుసూదన్‌గౌడ్, పవన్ కుమార్, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ ఉశేన్, ఆటో యూనియన్ సంఘాలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

బెల్టు షాపులక మద్యం సరఫరా చేస్తే షాపు సీజ్

కోవెలకుంట్ల, నవంబరు 9,ప్రభాతవార్త
నంద్యాల, కర్నూలు జిల్లాల పరిదిలోని వైన్స్ షాపుల నుండి అక్రమంగా బెల్టు షాపులకు మద్యం సరఫరా చేయడము చట్టరిత్య నేరమని అలాగే అషాపును సీజ్ చేయడము జరుగుతుందని ఉమ్మడి కర్నూలు జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్మ్మెంట్ సిఐ సుహాసిని చెప్పారు. శనివారము కోవెలకుంట్ల పట్టణంలో జరిపిన తనికీల్లో పట్టణంలోని యల్ యంకాంపౌండులో బెల్టు షాపు నిర్వహిస్తున్న శ్రీరాముల అచ్చమ్మ వద్ద నుండి 16ఓల్డ్ అడ్మిరల్ మద్యం మద్యం బాటిల్స్‌ను స్వాదీనము చేసుక్నుట్లు సిఐ సుహాసిని చెప్పారు. కోవెలకుంట్ల పట్టణంలోని ఓ ప్రముఖ వైన్స్ షాపు నుండి కొందరు వ్యక్తులు మద్యం బాటిల్స్ అక్రమంగా బయటికి తరలిస్తు బెల్టు షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారము ఉందన్నారు. మద్యం అక్రంగా రవాణా జరిగిందో అ షాపు లైసన్సు రద్దు చేస్తామని ఎక్సైజ్ సిఐ చెప్పారు.

యాగంటి క్షేత్రంలో.. మహిళ అఘోరి

- పోలీస్ బందోబస్తు మధ్య స్వామి దర్శనం
- సనాతన ధర్మం నా అభిమతం - అఘోరి

బనగానపల్లె, నవంబర్9, ప్రభాతవార్త:
ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన మహిళ అఘోరి(నాగసాధు) శనివారం తెల్లవారుజామున బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి కర్నూలు నుంచి యాగంటి క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరిన అఘోరి కారణంగా కర్నూలు హైవేలో ట్రాఫిక్‌కు రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు ఓర్వకల్లు నుంచి ప్రత్యేక వాహనంలో యాగంటి క్షేత్రానికి బందోబస్తు మధ్య తీసుకువచ్చారు. అయితే అర్థరాత్రి సమయం కావడంతో రాత్రి యాగంటిక్షేత్రంలో బస చేసిన అఘోరి శనివారం తెల్లవారుజామున ఆలయంలోకి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ సనాతన హిందు ధర్మం ప్రచారంలో భాగంగా దక్షిణ భారతదేశంలో శైవక్షేత్రాలను దర్శించుకుంటున్నట్లు తెలిపారు. యాగంటి క్షేత్రానికి రాక సందర్భంగా బనగానపల్లె పోలీసులు బందోబస్తు చేశారు. అఘోరిని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు.

అప్పులభాధతో రైతు ఆత్మహత్య

క్రిష్ణగిరి,నవంబర్9, ప్రభాతవార్త
మండల పరిదిలోని తొగర్చెడు గ్రామానికి చెందిన రైతు మాదిగ గిరిబాబు(46) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకొని మరణించినట్లు పోలీసులు తెలిపారు.భార్య మాదిగ మేరీ ఇచ్చిన పిర్యాదు మేరకు శుక్రవారం సాయింత్రం ఇంట్లో సాయింత్రం సమయాన ఎవరు లేని సమయాన ప్యాన్‌కు ఉరిపోసుకున్నాడన్నారు.తెలుపులు తెరవక పోవడంతో వాటిని పగుల కొట్టి చూడగా ప్యాన్‌కు వేలాడుతూ కనిపించాడన్నారు.వెంటనే చుట్టుప్రక్కల వారి సహాయంతో చికిత్స నిమిత్తం వెల్దుర్తి ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిక్షీంచి మృతి చెందినట్లు తెలిపారు.మాకు 7ఎకరముల భూమి ఉన్నదన్నారు.దీనితో వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించేవారమన్నారు.గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన బైకు ప్రమాదంలో కాలు,చేయి విరగం వలన పనులు చేసుకోలేక కౌలుకు ఇచ్చామన్నారు.వ్యవసాయ పనుల నిమిత్తం కుటుంబఖర్చులకు కె.డి.సి.సి బ్యాంకు నందు 15లక్షలు రుణంతీసుకున్నామన్నారు.దానిని తీర్చే మార్గం కనిపించక పోవడంతో పొలం అమ్మవలిసి వస్తుందన్న భాధతో ఆత్మహత్యకు పాల్పడి మరణించినట్లు పిర్యాదు చేశారు.ఆమె ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ మల్లికార్జున తెలిపారు.

శ్రీశైలంను పర్యాటక కేంద్రంగా.. తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి) :

నాల్గోవ సారి ముఖ్యమం త్రిని అయినప్పుడు చూసే మొత్తం డిపార్టుమెంట్స్ అన్ని నిర్వీర్యం చేసారు,ఫండ్స్అన్ని డైవర్ట్ చేసారు రా ష్ట్రాన్ని అప్పులపాలు చేసారని అవేదన వ్యక్తం చేసారు.ఎన్నికల్లో ప్రజలు గెలిపించారు రాష్ట్రాం పునర్నిర్మాణం ప్రారంబం అయిందని చెప్పారు.గత పాలకులు రా ష్ట్రాన్ని వెంటిలేటర్‌పై ఉంచారు అయితే ప్రజలు ఇచ్చిన అక్సిజన్‌తో ఇప్పుడిప్పుడే అక్సిజన్ నుంచి బయటకి వచ్చామన్నారు.ఈ రోజు కేంద్రప్రభుత్వం సహకరించకపోతే గుక్కతిప్పుకోలేని పరిస్థితి,శ్వాస పీల్చుకోలేని పరిస్థితి ఈ పరిస్థితికి గత పాలకులు కారణం అన్నారు.ఈ రోజు వరుణ దేవుడు కరుణించడంతో తోంబైమూడుశాతం జలశాయాలు నిండియాని,రాయలసీమలో కూడా జలశయాలు నిండుకున్నాయని అన్నారు.ఇప్పుడు మల్లికార్జునస్వామిని కొరుకున్నా గోదావరి,పెన్నా,వంశాధార నదులను అనుసందానం చేసి రాయలసీమకు నీళ్లు తీసుకురాగలిగితే ఇప్పుడు అలోచన చేస్తున్న అది జరిగితే రాయలసీమ ఇక రాళ్ల సీమ కాదు అది రతనాలసీమగా చూడవచ్చునని వ్యాక్యనించారు.ఓర్వకల్లును డ్రోన్ సిటిగా తయారు చేసే విధంగా ప్రకటన చేయడం జరిగిందని త్వరలోనే పనులను ప్రారంబించడం జరుగుతుందని వివరించారు.మంచి కార్యక్రమాలు చేస్తు ముందుకు పోతూంటే ఇంకా కొంత మంది సోషల్ మీడియా నేను ఒకటే చెప్తున్నా మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటా అడబిడ్డల జోలికి వస్తే జాగ్రత్త అని మండిపడ్డారు.తెలుగుదేశం పార్టి భయపడదు రౌడిలు లేకుండా చేసాము ఇప్ పుడు నేరస్తులు,రౌడిలు రాజాకీయ ముసుగు వేసుకున్నారు ముసుగు కూడా తీస్తామని హెచ్చరించారు.ఎట్టి పరిస్థితుల్లో రాజీ అయ్యే పరిస్థితి లేదని పునర్ధుఘాటించారు.1995 ముఖ్యమంత్రిని చూస్తారని చెప్పారు.లా అండ్ ఆర్డర్ మెయింటినేన్స్ చేస్తేనే రాష్ట్రానికి పెట్టబడ్చులు వస్తాయని అబివృద్ధి జరుగుతుందని చెప్పారు.మీకు మీ కుటుంబ సభ్యులంటే గౌరవం లేకుండా పోవచ్చు మాకు గౌరవం ఉందని సభ్యత సమస్కరం మరచి వ్యవహరిస్తే ఓప్పుకోను అన్నారు.ఇన్‌ఫర్‌మెషన్ టెక్నికాలజీ ప్రమోట్ చెసింది నేను అ విషాయాన్ని గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని నా దగ్గర మీ కథలేంది సోషల్ మీడియా వచ్చిన తరువాత అలాంటి దాంట్లో మీ ఇష్ట ప్రకారం పెట్టి తప్పుడు అడ్రస్సులు పెట్టి చేయడం తప్పది అని చెప్పారు.ఎవ్వరైన అ ధోరణిలో ఉంటే మానుకోండి జాగ్రత్త అని హెచ్చరించారు.గతంలో నన్నుకూడా ఒకసారి మొసం చేసారు బాబాయిని చంపి గుండే పోటు అంటే నేను కూడ నమ్మాను నిజమేమెనని అది తరువాత గుండే పోటు కాదు గొడ్డలివేటు తెలిస్తే సాయంత్రానికి మరసటి రోజు నారాసుని రక్త చరిత్ర అని అ సాక్షి పేపర్లో సానుభూతిని సంపాదిస్తారా మీరు ఆరోజు నేను మీమ్మల్ని అందరిని లోపల వేసిఉంటే ఏమైఉండేది అందరిని అదే నేను చేసిన తప్పు అదే నేను చేసిన మంచితనం అన్నారు.నా మంచి తనాన్ని దుర్వినియేగం చేయలనుకుంటే ఖబర్దార్ జాగ్రత్త అని హెచ్చరించారు.తప్పుచేసిన వారిని ఎవ్వరిని వదిలిపెట్టాను ఈ రాష్ట్రంలో తమాషా అనుకుంటే నో తమాషా అలాంటివి గుర్తుపెట్టుకొండి నేను హెచ్చరిస్తున్నాని తెలిపారు.

ఇవేమి అంగన్‌వాడి.. కేంద్రాలు సారూ..!

(మొదటి పేజీ తరువాయి) :

భోజనాన్ని సరిగా పెట్టడం లేదని వాపోతు న్నారు. మండలంలోని నల్లమేకపల్లె గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో టిచర్ ఉదయం 11 గంటలకే ఇంటికి వెళ్ళి పోవడంతో పిల్లలు కూడ వెళ్ళిపోవడంతో పిల్లలు లేక అంగన్‌వాడి కేంద్రం ఖాళీగా కనిపించింది. అంగన్‌వాడి కేంద్రాలను నిరంతరం తనిఖీలు చేయాల్సిన సూపర్‌వైజర్లు తమ విధులను నామ్‌కే వాస్తిగా నిర్వహిస్తూ అడపదడప కేంద్రాలకు వచ్చి మొక్కుబడిగా తనిఖీ చేసి మమ అనిపిస్తున్నారు. ఒక వేళ తనిఖీలలో అవకతవకలు వెల్లడైన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నదని జగమెరిగిన సత్యం. అంగన్‌వాడి కేంద్రాల నిర్వహణ కోసం కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్నప్పటికి ప్రభుత్వ లక్ష్యం మాత్రం నేరవేరడం లేదు. ఇప్పటికైన పాలకులు, ఉన్నతా ధికారులు స్పందించి స్త్రీ శిశు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన అంగన్‌వాడి కేంద్రాలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

రాష్ట్రస్థాయి అవార్డు సాధించిన కొమ్మలపాటి సత్యప్రకాష్

బనగానపల్లె, నవంబర్9, ప్రభాతవార్త:

బనగానపల్లె పట్టణంలోని కస్బా పాఠశాలలో పనిచేస్తున్న కొమ్మలపాటి సత్యప్రకాష్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారు. దీని కోసం వీరు ఎంతో కష్టపడి వారి కలను నెరవేర్చుకున్నారు. భార్యభర్తలు కలిసి యనకండ్ల గ్రామంలో నాలుగు సంవత్సరాలు కలిసి పనిచేశారు. విద్యార్థుల అభ్యసనాభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడేవారు. అంతేకాకుండా పాఠశాలలో టీచర్లను కొరతను అధిగమించేందుకు విద్యావాలంటీర్‌ను ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేశారు. సామాజిక చైతన్యంలో భాగంగా మట్కా జీవితాలను నాశనం చేస్తుందని చైతన్య ర్యాలీని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు చేతి సంచులు వాడాలని, నీటిని పొదువుగా వాడాలని ఇంకుడు గుంతలు తవ్వి నీటిని విడిచిపెట్టాలని సుజలం సుఫలం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, మధ్యాహ్న భోజనానికి కంచాలు, గ్లాస్‌లు దాతల నుండి సేకరించారు. దీని ఫలితంగా విద్యాశాఖ వారు వీరి ఇరువురికి జిల్లా, రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ అవార్డులను బహుకరించి విద్యాశాఖ వారు వారిని సత్కరించారు. రాష్ట్ర అవార్డును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఏ కన్వెన్షన్ సెంటర్ లబ్బిపేట, విజయవాడ నందు అందుకోనున్నారు.

గ్రామస్వరాజ్యం టిడిపితోనే సాధ్యం..

:- తెదేపా జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు

మద్దికెర,నవంబరు 9,ప్రభాతవార్త

గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం టిడిపితోనే సాధ్యమని తెదేపా జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ 2024-25ఆర్థిక సంవత్సర 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులు మండలానికి గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటనే రావడం ఎంతో సంతోషకరమని గతంలో మండలాన్ని అనేక రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత తెదేపా పార్టీకే దక్కిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఆద్వర్యంలో మరింతగా అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పరచిన జిల్లాలో మొదటి స్థానం సంపాదించుకుంటామన్నారు.

మద్యం సేవించి వాహనలు నడిపితే జైలుకే

తుగ్గలి,నవంబరు 9,ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని పత్తికొండ రూరల్ సిఐ పేర్కొన్నారు. శనివారం తుగ్గలి పోలీస్‌స్టేషన్ పరిధిలో బెంగళూరు-మంత్రాలయం ప్రధాన రహదారిపై వాహనాల విస్తృత తనిఖీ నిర్వహించారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం పత్తికొండ రూరల్ సిఐ మాట్లాడుతూ బైకుపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి వాహనానికి సంబంధిత రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను తీసుకెళ్ల రాదన్నారు. వాహనాలకు,డ్రైవర్లకు సంబంధించిన దృవీకరణ పత్రాలు సరిగా లేకపోతే జరిమానాతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామాంజనేయులు పలువురు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన అమానుల్లా

హోళగుంద, నవంబర్9, ప్రభాతవార్త: జనసంరక్షణ సేవా సమితి కర్నూలు జిల్లా అధ్యక్షులుగా హోళగుంద మండలానికి చెందిన అమానుల్లా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని జనసంరక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు రజాక్ వలి తెలిపారు. అనంతరం కర్నూలు జిల్లా అధ్ యక్షులుగా ఎన్నికైన నియామక ప త్రాన్ని అమానుల్లాకు అందజేశారు. ఈ సంస్థకు ముఖ్యఉద్దేశ్యం నిరుద్యోగులకు ఉపాధి కల్పన పై అవగాహన, ప్రభుత్వ పథకాల పై ప్రజల్లో చైతన్యం, గ్రామీణ ప్రాంతాల్లో పాడిపరిశ్రమ, కుటీర పరిశ్రమలకు, వివిధ పరిశ్రమల కొరకు చైతన్యం, అనాథ పిల్లలకు విద్య, మౌలిక సదుపాయాలు, జనసంరక్షణ సేవా సమితి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా అమానుల్లా మాట్లాడుతూ ఇలాంటి సేవా సమితిలో అవకాశం రావడం నా అదృష్టమన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకుని అందరికి సమన్యాయం చేస్తామని అమానుల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ అధ్యక్షులు వసంతబాబు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

14న ధర్నాను జయప్రదం చేయండి

నందికొట్కూరు,నవంబర్ 9,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14 వ తేదీన అన్ని మండల కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపియం నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం స్తానిక పార్టీ కార్యాలయం వద్ద ధర్నా పోష్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా నాయకులు ఎం.నాగేశ్వర్‌రావు మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల మూలంగా మైనార్టీలు, దళిత మహిళలపై దాడులు అత్యాచారాలు రోజరోజుకు పెరిగిపోతున్నాయని వీటిని అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన తెలిపారు. 14న ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ధర్నాను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు పటాన్ సలాంఖాన్,ఎం.కర్ణ, టి.గోపాలకృష్ణ, వేంకటేశ్వర్లు,ఉస్మాన్‌బాష, సాజిదాబి, ఆంజినేయులు, బోయ పాండు, డి.బాబు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- ఎస్ఐ బాలనరసింహులు

హోళగుంద, నవంబర్9, ప్రభాతవార్త: మండలంలో పీడీఎస్ రైస్, అక్రమ మద్ యం తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్ యలు తప్పవని హోళగుంద ఎస్ఐ బాలనరసింహులు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని ఈబీసీ కాలనీలోని కె.సలీమ్ ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన 28బస్తాలలోని 1360 కేజిల పీడీఎస్ రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి చట్టపరమైన చర్య నిమిత్తం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎల్లార్తి రోడ్డులో జూనియర్ కళాశాల వద్ద వాహనాల తనిఖీ చేసి రికార్డులు సరిగాలేని వాహనాలకు జరిమానా, కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే వాహనాలు నడిపేవారు ప్రతిఒక్కరు తమ వాహన రికార్డులను తమ దగ్గర ఉంచుకుని వాహనాలను నడపాలని వారు పేర్కొన్నారు. లేనియెడల వాహనాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన ఉమ్మడి కర్నూలు జిల్లా బలిజ సంఘం యువనాయకుడు

బనగానపల్లె, నవంబర్9, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణానికి చెందిన ఉమ్మడి కర్నూలు జిల్లా బలిజ యువజన నాయకుడు బాలాజీ రైస్‌మిల్ అధినేత మోపూరి మనోజ్ కుమార్ రాయల్ కూతురు మోపూరి వెన్నెలసాయి మొదటి పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో విజయవాడలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో దాదాపు 20నిమిషాల పాటు చిన్న వేడుక చేసి వారి కుటుంబ యోగక్షేమాలు తెలుసుకుని వీలైనంత త్వరలో మంచి సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం మనోజ్ కుమార్ రాయల్ కుమార్తెకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా మోపూరి మనోజ్ రాయల్ మాట్లాడుతూ రాజకీయాల్లో నాకు అత్యంత ఇష్టమైన నాయకుడు ముఖ్ యమంత్రి చంద్రబాబు నాయుడని, విజన్ ఉన్న నాయకుడని చంద్రబాబు నాయుడును కలవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు జేఏసి ఆద్వర్యంలో చలో చీరాల

ఆలూరు,నవంబరు 9,ప్రభాతవార్త : వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు జేఏసి ఆద్వర్యంలో చలో చీరాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాలమహానాడు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి హెబ్బటం వన్నూరప్ప తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా మల్లెల వెంకటరావు అధ్యక్షతన జరగబోయే చలో చీరాల కార్యక్రమాన్ని రాష్ట్రంలోని మాలల,అన్ని సంఘాల నాయకులు వర్గాలుగా కాకుండ మాల ఉపకులాలన్నీ ఐక్యత చాటి రాయలసీమలో ఉన్న మాల సంఘాల నాయకులందరు చీరాలలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వన్నూరప్ప పిలుపునిచ్చారు.

యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా ఐక్య కార్యచరణ

దేవనకొండ,నవంబరు 9,ప్రభాతవార్త : మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలపై భవిష్యత్తులో ఐక్య కార్యచరణ చేపట్టాలని అవసరమైన మేర ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేయాలని వివిధ రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలు,ప్రజాప్రతినిధుల సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. మండలంలో భవిష్యత్తులో ప్రభుత్వం యురేనియం తవ్వకాలపై ప్రజలకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తే రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా ప్రతిఘటిస్తామని శుక్రవారం దేవనకొండలోని మూగితాత ఫంక్షన్ హాల్‌లో జరిగిన రాజకీయ పార్టీల,ప్రజాసంఘాల సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి నరసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్,టిడిపి సీనియర్ నాయకులు మాలిక్‌భాషా,ఆకుల వీరేష్,నెల్లిబండ మల్లికార్జునగౌడ్,కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ మహేంద్రనాయుడు,జనసేన నాయకులు మహానంది,ఆంథోని,కాంగ్రెస్ మండల నాయకులు శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛంధంగా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు జరపడం లేదని పత్రికా ప్రకటన చేశారని అయితే ప్రజల్లో భయాందోళనలు ఇంకా తొలగిపోలేదని రాష్ట్ర ప్రభుత్వం,పెద్దలు యురేనియం తవ్వకాలపై స్పష్టంగా ఫారెస్ట్‌లో తవ్వకాలు మేము చేపట్టడం లేదని ప్రకటించాలని వారు కోరారు. ఇప్పుడిప్పుడే మండలంలో ఫ్యాక్షన్ మరిచి ప్రజలు,రైతులు సాగునీటి ద్వారా పంటలు పండించుకుని రెండు పూటలు కడుపునిండా తినే పరిస్థితి ఉందన్నారు. యురేనియం తవ్వకాలతో ఈ ప్రాంత రైతులను మరింతగా ఇబ్బంది పెట్టకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఈ ప్రాంతానికి రావాలని ఈ ప్రాంత ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రజల అనుమానాలు తీర్చాలన్నారు. ప్రభుత్వ వైఖరిని బట్టి రాబోయే రోజుల్లో ఈ ప్రాంత ఉద్యమం ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం నాయకులు యూసుఫ్ భాషా,అశోక్,సిపిఐ నాయకులు కృష్ణ,భాస్కర్,మధు,రవి,కాంగ్రెస్,జనసేన పార్టీల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్‌ఓ

మంత్రాలయం,నవంబర్ 9,ప్రభాతవార్త:

మండల పరిధిలోని కల్లుదేవకుంట, మంత్రాలయం గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆర్‌ఓ చిరంజీవి శనివారం తనిఖీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 9,10 తారీఖుల్లో అనగా శనివారం,ఆదివారం రెండు రోజులపాటు ఓటరు నమోదుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది.ఇందులో భాగంగా మండలంలోని బిఎల్‌ఓలు వారికి కేటాయించిన గ్రామాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరి ంచారు.కావున బిఎల్‌ఓలు వారి విధులను సక్రమంగా నిర్వహించాలని ఆర్‌ఓ కోరారు.ఈ కార్యక్రమంలో తహశిల్దార్ సల్కాపురం రవి,ఈడిటి గురురాజారావు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

వెలుగోడు, నవంబర్ 9, ప్రభాతవార్తః కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిలా్ల కమిటీ ఆధ్వర్యంలో శనివారం కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి స్థూపం మరియు కామ్రేడ్ మండల సుబ్బారెడ్డి గారి స్థూపానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అరి ్పంచడం జరిగింది. ఈసందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ ఉమ్మడి కర్నూలు కార్యదర్శి వై నరసింహులు మాట్లాడుతూ భూమి భుక్తి దేశ విముక్తిపై దున్నెవాడికి భూమి నినాదంతో తెలంగాణ సాయుధ పోరాటాల్లో వేలాది మంది వీరులు అమరులయ్యారు. అంతేకాకుండా కామ్రేడ్ చంద్రపులా్లరెడ్డి చూపిన ప్రతిఘటన పోరాటాలలో పోలీసు భూటకపు ఎదురుకాల్పుల్లో కొందరు అనారోగ్యంతో కొందరు అమరులయ్యారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. వారి పోరాటాల ఫలితంగా నేడు గిరిజన ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు కనీస అభివృద్ధికి నోచుకున్నాయని సుదీర్ఘమైన భూమి సమస్యను పక్కన నెట్టెందుకు విప్లవోద్యమాన్ని అణిచివేసేందుకు అభివృద్ధి జపంతో పాలకులు ప్రజలను నేడు పక్కదోవ పట్టిస్తున్నారు. బ్రహ్మణ హిందూత్వ భావజాలంతో అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం మతం పేరుతో దేశంలో మతోన్మాదదాడులు పెరిగాయి. వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. నేడు రాష్ట్రంలో జగన్ ప్రభుత్వంపై పెరగిన అసంతృప్తిని ఉపయోగించుకొని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది తాము అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు వాగ్దానం చేసింది. అన్నదాత సుఖీభవ పేరుతో పెట్టుబడికి రూ.20 వేలు ఇస్తామని చెప్పింది కానీ ఇంతవరకు అచరణలో నోచుకోలేదు. రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల కన్నా సర్దుబాటు చార్జీల పేరుతో రూ.6,072 కోట్లు ప్రజలపై భారాలు మోపిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కిందన్నారు. పాలకులు ముందుకు తెస్తున్న అభివృద్ధి నిరోధక దోపిడి అణిచివేత విధానాలపై సంగీత సమరశీల ఐక్య పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. అప్పుడే అమరుల ఆశయాలను నెరవేర్చినవారమవుతామని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంల్ పార్టీ నాయకులు ఖాజాముద్దిన్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి కె అరుణ్‌కుమార్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు బి ఆనంద్, జిల్లా నాయకులు ఆర్ శివ, రైతు కూలీ సంఘం నాయకులు బండి వెంకటేశ్వర్లు, కృష్ణ, సూర్యనారాయణరెడ్డి, బట్టల బాష, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లీకేజిని సరిచేసిన సర్పంచ్

కొలిమిగుండ్ల, నవంబర్9, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని పోలీస్ క్వార్టర్స్ వెనుక కొద్ది రోజుల నుంచి మంచి నీటి పైప్‌లైన్ లీకేజీ అవుతుంది. ఈ విషయాన్ని పోలీసులు సర్పంచ్ శివరాముడు దృష్టికి తీసుకుపోగా సర్పంచ్ వెంటనే స్పందించి శనివారం లీకేజీ పైప్‌లైన్‌కు సర ్పంచే స్వయనా వెల్డింగ్ చేసి లీకేజీ కాకుండా సరిచేయడం జరిగింది. ఇదే కాకుండా గ్రామంలో ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీ ఉన్నట్లు సర్పంచ్ దృష్టికి తీసుకువెళితే లీకేజీని సరిచేసే బాధ్యత తనదని ఈ సందర్భంగా సర్పంచ్ శివరాముడు తెలియజేశారు.

రక్తదానం చేయడం ప్రాణదాతలు కండి..

:- లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్

చిప్పగిరి,నవంబరు 9,ప్రభాతవార్త : రక్తదానం చేయడం ప్రాణదాతలు కండి అని లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ పేర్కొన్నారు. శనివారం ఉరవకొండ పట్టణంలో చౌదరి హాస్పిటల్‌లో ధరణి అనే పేషెంట్‌కు ఏబి రక్తం అవసరం కాగా వారు గుంతకల్లు లెజెండ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్‌ను సం ప్రదించారు. స్పందించిన ఆయన అరుదైన రక్తం ఏబి నెగిటివ్ కొంగనపల్లి రైతు రంజిత్‌కుమార్‌కు సమాచారం అందించి ఉరవకొండ చౌదరి హాస్పిటల్‌కు తీసుకెళ్లి రక్తదానం చేశారు. రక్తదాత వెంటనే గోపి బ్లడ్ బ్యాంక్‌కి వచ్చి రక్తదానం చేశాడు. సకాలంలో స్పందించిన రైతు మహారాజు ఏబి నెగిటివ్ రంజిత్ కుమార్‌కి లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతు రంజిత్‌కుమార్‌కు ఆ దేవుడు ఆయురారోగ్యాలు బాగుండాలని మనస్పూర్తిగా కోరుకుంటామని పేషెంట్ ధరణి బంధువులు పేర్కొన్నారు. రక్తదాతకు ఉరవకొండ చౌదరి హాస్పిటల్ డాక్టర్లు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ నవీన్ రక్తదానంలో పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాలను ఆర్డీఓ తనిఖీ

తుగ్గలి,నవంబరు 9,ప్రభాతవార్త

మండల కేంద్రమైన తుగ్గలిలోని కస్తూరిబా బాలికల పాఠశాలను శనివారం పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అంతకంటే ముందుగా ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను పరిశీలించారు. తుగ్గలి హైస్కూల్‌లోని 108,109,110,111పోలింగ్ స్టేషన్లను డిప్యూటీ తహశీల్దార్ నాగరాజుతో కలిసి పరిశీలించారు. ఓటర్లందరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదుపై బిఎల్‌ఓలను పలు విషయాలను అడిగి తెలుసుకుని రికార్డులు తప్పనిసరిగా మెయింటెన్ చేయాలని సూచించారు. అలాగే కస్తూరి బాలికల పాఠశాలలో స్టోర్ రూమ్‌ను,వంట గదులను,ఆర్‌ఓ ప్లాంట్‌లను పరిశీలించారు. అలాగే విద్యార్థులను ఆర్డీఓ పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ భరత్ నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో స్టోర్ రూమ్‌ను,వంటశాలను,ఆర్‌ఓ ప్లాంట్‌తో పాటు పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించడంతో పాటు విద్యార్థులకు భవిష్యత్తు తరరాలకు ఉపయోగపడే విద్యను అందించాలన్నారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు బోధించే బోధను అందిపుచ్చుకుని మంచి క్రమశిక్షణ మెరుగైన విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిపూ ్యటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణ,విఆర్‌ఓ నవీన్ పటేల్,బిఎల్‌ఓ వంశీ,డిజిటల్ అసిస్టెంట్ అశోక్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా టిడిపి సభ్యత్వ నమోదు

మద్దికెర,నవంబరు 9,ప్రభాతవార్త :

మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో శరవేగంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గతంలో రూ.2లక్షలు ఉన్న భీమాను ఇప్పుడు రూ.100లు కడితే రూ.5లక్షలకు పెంచారన్నారు. సిఎం చంద్రబాబునాయుడు,మంత్రి నారా లోకేష్‌ల నేతృత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరుగులు తీస్తుందన్నారు. ప్రజలు,కార్యకర్త

ఎపి మైనార్టి కార్పరేషన్ చైర్మన్‌గా మౌలానా ముస్తక్ అహ్మద్

నంద్యాల. నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి రాష్ట్ర మైనార్టి కార్పరేషన్ చైర్మన్‌గా నంద్యాలకు చెందిన మౌలానా ముస్తక్‌అహ్మద్‌ను తెలుగు దేశం పార్టి జాతీయ అధ్యక్షలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారు. శనివారము రాష్ట్రంలో నామినెటెడ్ పదవుల పంపకము రెండవ మారు విడుదల చేశారు అందులో 59 పదవులను భర్తి చేయాగా అందులో తెలుగు దేశంకు 45 జనసేనకు 10, బిజేపికి 4 పదవులను కట్ట బెట్టారు అందులో బాగంగా పదవుల ఎంనికలో రెండవ మారు కూడ నంద్యాల జిల్లా ముఖ్యమంత్రి సముచి స్థానము కల్పించారు. మైనార్టి కార్పరేషన్ చైర్మన్ మౌలానా ముస్తక్ అహ్మద్‌ను వరించింది. రాష్ట్రంలో నామినెటడ్ పదవులు వరించి వారిలో అడ్వైజర్ గవర్నమెంటు అప్ అంధ్రప్రదేశ్ (మైనార్టిఅఫైర్) క్యాబినెట్ ర్యాంకు మహమ్మద్ షరీఫ్(నర్సాపురము టిడిపి)ని వరించింది. అడ్వైజర్ గవర్నమెంటు అఫ్ అంధ్రప్రదేశ్ (స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్) క్యాబినెట్ ర్యాంకు చాగటంఇ కోగేశ్వరరావును వరించింది. ఎపిశెట్టిబలిజ వేల్ఫేర అండ్ డెవలప్‌మెంటుకార్పరేషన్ చైర్మన: కూడిపూడి సత్తిబాబు(రాజమంత్రిటిడిపి)కి దక్కింది. ఎపి గవర్నమెంటు వెల్ఫేర్ అండ్ డెవెలప్‌మెంటు కార్పరేషన్ చైర్మన్‌గా మాలసురేంద్ర (అనకాపల్లి టిడిపి) కి వచ్చారు. ఎపి కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంటు కార్పరేషన్ రోనంకి కృష్ణంనాయుడు (నరసన్నపేట టిడిపి)కి ఇచ్చారు. ఎపి కొప్పుల వెలమ వెల్ఫేరు అండ డెవలప్‌మెంటు చైర్మన్‌గా పివిజి కుమారు (మాడుగుల టిడిపి) ఏపి కురుబ కురుమయ వెల్ఫేరుకు దేవేంద్రప్ప(అదోని టిడిపి) ఎపి నాయిబ్రాహ్మణ సంఘంకు అర్ సదాశివ (తిరుపతిటిడిపి) ఎపి రజిక సంఘం కు సావిత్రి (అడ్వికేట్ బిజేపి)కి , ఏపి తూర్పు కాపు సంఘంకు పాలవలస యశీస్వి(శ్రీకాకులం జనసే) ఎపి వాల్మీకి సంఘం చైర్మనంగా కప్పట్రాల సుశీలమ్మ (బొజ్జమ్మ)అలూరుటిడిపి) ఎపి వన్యకులక్షత్రీయ (వనెరెడ్డివన్నికాపు పల్లి కాపు, పల్లిరెడ్డి) కోఅపరెట్వు ఫైనాన్సు చైర్మగా రాజన్(చంద్రగిరి టిడిపి) ఏపి యాదవ్ వెల్ఫేరు చైర్మన్‌గా నరసింహయాదవ్(తిరుపతి టిడిపి) ఎపి అగ్నికుల క్షత్రియ వెల్ఫేరు చైర్మనంగా చిలకలపూడి పాపారావు(రేపల్లె జనసేన), ఏపి గౌడ వెల్ఫేరు సంఘంకు వీరంకి వెంటి గురుమూర్తి(పామురూ టిడిపి) ఏపి కోపరేటివ స్పీడ గ్రోవర్స్ చైర్మన్‌గా గండిబాబ్జి (పెందుర్తిటిడిపి) ఉపి శిల్పారాయం అర్స్ట్రాక్ట్ అండ కల్చరర్ సొసైటి విజయవాడ మంజులా రెడ్డి చెంటిచింతల(మాచర్ల టిడిపి0 ఏపి స్టేట్ బయో డైవర్శిటీ బోర్డు కు నీలాయపాలెం విజయకుమారు (తిరుపతి టిడిపి) ఏపి స్టేట ఫైబర పెట్ లిమిటెడ్కఉ జివిరెడ్డి(మార్కాపురము టిడిపి) ఏపి టెక్నాలజ. ఈ సర్వీసెస్‌కు మన్నవ మోహన్‌కృష్ణ(గుంటూరు టిడిపి) ఏపి కల్చరర్ కమిసన్ కుతేజ్జస్వి పొడపాటి (ఒంగోలు టిడిపి) ఏపి ఎన్విరాన్మెంట్ మ్యానేజ్మెంట్‌కు పొలంరెడ్డి దినేష్‌రెడ్డి కోవ్వూరు టిడిపి) ఏపి ఫారెస్ట్ డెవలప్‌మెంటుకు సుజయ్ కృష్ణరంగారావు,(బిబ్బిలి టిడిపి) ఏపి గ్రందాలచ పరిషద్‌కు కోటేశ్వరారావు (నరసరావుపేట టిడిపి) ఏపి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటకు చైర్మన్‌గా గేదల ప్రభాకరు (గంటూరుఈస్టు టిడిపి) ఏపి ఖాదీ అండ ఇండస్ట్రిల్ బోరుకు కేకే చౌదరి (కోడూరు టిడిపి) ఏపి మెడికల్ సర్వీసుకు చిల్లపల్లి శ్రీనివాసరావు(జనసే), ఏపి రోడ్ డెవలప్‌మెంటుకు ప్రగడ నాగేశ్వరరావు (యలమంచిలి టిడిపి), ఏపి స్టేట్ అగ్రికల్చర్ మిసన్‌కుమరెడ్డిశ్రీనివాసరెడ్డి (ఒంగోలు టిడిపి) ఏపి అక్వా కల్చర్ డెవలప్‌మెంటుకు అనం వెంకటరమణారెడ్డి (నెల్లూరు రూరల టిడిపి) ఏపి స్టేట బిల్డింగ్ అదర వర్కర్సుస రఘురామరాజు (విజయవాడ సెంట్రల్) ఏపి స్టే అర్గానిక్ ప్రొడక్స్ అదిర్టికి సావల దేవత (తిరువూరు టిడిపి) ఏపి స్టేట వేర్ హోసింగ్ చైర్మన్‌గా రావి వెంకటేశ్వరారవు, (గుడివాడ టిడిపి) ఏపి ఉమన్స్ కోపరెటవ ఫైనాన్సుకు కావాలి గ్రీష్మ(రాజాం టిడిపి) ఏపి యస్‌అర్డిసి రీజనల్ బోర్డు చైర్మన్‌గా (దోన్ను దొరవిజయనగరముజోన్) రెడ్డి అప్పలనాయుడు, జనసేన, విజయవాడ జోన్‌కు సురేష్‌రెడ్డి, బిజేపి, నెల్లూరు జోన్‌కు పోలా నాగరాజు టిడిపి కడప జోన్‌కుఏసి హ్యాండ్ లూమ్ కోపరెటివ్‌సొసైటికి సజ్జాహేమలతా (చీరాల టిడిపి) ఏపి నాటక అకాడమికి గుమ్మడి గోపాలకృష్ణ(పామ్రూరు టిడిపి) ఎన్టిఆర్ వైద్యసేవ సీతారామసుదాకర్ (విశాఖపట్నముసౌత్ టిడిపి) స్వచ్ఛ అంధ్రప్రదేశ్ మిషన్ ఒమ్మరెడ్డి పట్టాబిరామ్(విజయవాడ వెస్ట్ టిడిపి) అమలాపురము అర్బన్ డెవలప్మఎంటకు స్వామినాయుడు(టిడిపి) అనంతపూర్ హిందుపూర్ అర్బన్ డెవలప్మఎంటకు టిసి వరుణ్(జనసేన) అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంటుకు రూపానందరెడ్డి (కోడూరు టిడిపి) బాపట్ల అర్బన్ డెవలప్‌మెంటుకు రాజశేఖరబాబు టిడిపి0 బొబ్బాలి అర్బన్‌కు తెంటులోఇ్మనాయుడు(బొబ్బిలి

టిడిపి) చిత్తూరు అర్బన్ డెవలప్‌మెంటకుకె. హేమలత, టిడిపి, కాకినాడ అర్బన్ డెవలఎ ్‌మెంటకు తుమ్మలరామస్వామి(జనసేన) కర్నూలుకు సోమిశెట్టి వెంకటేశ్వర్లు టిడిపి, మచిలీపట్నమకు మట్టాప్రసాదు బిజేపి, నెల్లూరు అర్బన కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి టిడిపి రాజమంత్రి అర్బన్ డెవలప్‌మెంటుకు వెంకటరమణచౌదరి (రాజానగరము టిడిపి) శ్రీకాకులం అర్బన్ డెవలప్‌మెంటకు కోరికన రవికుమారు జనసేనవిశాఖ మెట్రో రీజియన్ డెవలప్‌మెంటకు ప్రవీణ్‌గోపాల (వివాక ఈస్టు) ఏపి స్టేట మైనార్టి ఫేనాన్సే కార్పరేషన్‌కు ముస్తాక్‌అహ్మద్(నంద్యాల టిడిపి) ఏపి అర్యవైశ్య వేల్ఫేరుకు డి.రాకేష్ (విజయవాడవెస్టు టిడిపి) ఏపి క్షనతియవెల్ఫేరు కార్పరేషన్‌కు విజూర్యనారాయణ రాజు (బీమవరము జనసేన) ఏపి స్టేట కాపు వెల్ఫేరు కొత్తపలి సుబ్బరాయుడు (నరసాపురం జనసేన) ఏపి మాదిక వెల్ఫేరు ఫైనాన్సుకు ఉండవల్లి శ్రీదేవి(టిడిపి తాడికొంద) ఏపి మాల వెల్ఫేరుఏ కార్పరేషన్ లిమిటెడ్‌కు డాక్టరు పెదపూడివిజయకుమారు(ఒంగోలు జనసేన) ఏపి గిరిజన కోఅపరెటివ్ కార్పరేషన్‌కు కిడారి వ్రావన్(అరకు వ్యాలీ టిడిపి) నియమిస్తు ఉత్వర్వులుజారీ చేశారు.

నామినేటెడ్ పోస్టుల్లో బ్రహ్మణులకు ప్రాధాన్యత కల్పించిన తెలుగుదేశం పార్టీ

కర్నూలు విద్య, నవంబర్ 9, ప్రభాతవార్తః నామినేటెడ్ పోస్టుల్లో ముగ్గురు బ్రహ్మణులకు రాష్ట్రస్థాయి చైర్మన్ పోస్టులు కేటాయించిన ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు న్నామని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు తెలిపారు. ఇప్పటికే ఇచ్చిన హామిల్లో మూడు నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సెషన్‌లో బ్రహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి మరలా పాత పథకాలన్ని పునరుద్ధరణ చేయాలని రామరాజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. ఈకార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు వసంతకుమార్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, రా ష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగరాజులు పాల్గొన్నారు.

జాతీయ జట్టు కోచ్‌లుగా వెంకటేశ్వర్లు,ముస్తహీర్

నందికొట్కూరు,నవంబర్ 9,ప్రభాతవార్త: ఈ నెల 12 నుండి 16 వరకు జమ్ముకాశ్మీర్‌లో జరగబోయే అండర్ -14 బాలుర ఫెన్సింగ్ జాతీయ క్రీడలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు కోచ్ గా మిదుతూరు మండలం చోట్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ముస్తాహీర్,కడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వేంకటేశ్వర్లు లను నియమిస్తూ జిల్లా

విద్యాధికారి పి.జనార్ధన్‌రెడ్డి ఉత్తర్వులు జారి చేసినట్లుగా జిల్లా గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహాక కార్యదర్శి పి.శ్రీనాథ్ తెలిపారు. కోచ్ గా ఎంపిక అయిన ఇద్దరు జాతీయ స్థాయి,విశ్వ విద్యాలయ స్థాయి క్రీడాకారులు, ఎన్నో జాతీయ క్రీడలకు కోచ్ మేనేజర్లు అనుభవం ఉన్నవాళ్ళని ఆయన తెలిపారు. ఎంపిక అయిన ఇద్దరు జిల్లా విద్యాధికారి పి.జనార్ధన్‌రెడ్డిని శనివారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ జట్టు విజయంతో రావాలని ఆయన తెలిపారు.

సెలవు రోజుల్లో క్లాసులు నిర్వహిస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు విద్య, నవంబర్ 9, ప్రభాతవార్తః రాష్ట్రంలో రోజు రోజుకు విద్య వ్యాపారంగా మారుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశంలో వారు మాట్లాడుతూ రెండవ శనివారం, ఆదివారాల్లో కూడ ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో యద్దేచ్ఛగా క్లాసులు నిర్వహిస్తున్నా వాటిని నియంత్రించడంలో ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి విఫలమవుతున్నారని మండిపడ్డారు. కళాశాల యాజమాన్యం ఒత్తిడికి చాల మంది విద్యార్థులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నావాటిని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం చెందుతుందన్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు క్లాసులు నిర్వహించడం వల్ల విదా ర్యర్థుల ఆరోగ్య సమస్యలతో పాటు మానసిక శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భావితరాలుగా తీర్చాల్సిన విద్యార్థి తరగతి గదులే విద్యార్థులకు జైలుగా మారాయని ఆటలు, పాటలు లేకుండా ఎప్పుడు ర్యాంక్ సాధించంటూ వారిని మానసిక ఒత్తిడికి గురిచేస్తు మానవసంబంధాల పట్ల కనీస అవగాహన లేకపోవడం మన దురదృష్టకరమన్నారు. ఇప్పటికైన ఇంటర్‌బోర్డు అధికారులు జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కళాశాలలను నిర్వహించేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో హార్ష, మల్లేష్, ఆర్యన్, ఆదిత్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో ముందుందాం

:- టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు

తుగ్గలి,నవంబరు 9,ప్రభాతవార్త టిడిపి పార్టీ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త,నాయకులు ప్రత్యేక శ్రద్ధ వహించి మండలంలో ముందుండేలా చూద్దామని ఆ పార్టీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని గిరిగెట్ల గ్రామంలో ఆ గ్రామ టిడిపి నాయకులు రాష్ట్ర పార్టీ కార్యదర్శి గుంతకల్లు నియోజకవర్గ పరిశీలకుడు తిమ్మయ్య చౌదరి,తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్,బిసి సెల్ మండల కార్యదర్శి బోలా మల్లికార్జునల సమక్షంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీలో ప్రతి కార్యకర్తకు సిఎం చంద్రబాబు సముచిత స్థానం కల్పించారన్నారు. రూ.100లు చెల్లించి ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతిఒక్కరికి ప్రమాదవశాత్తు ఏదైన ప్రమాదం సంభవిస్తే రూ.5లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. కావున నాయకులు,కార్యకర్తలు సభ్యత్వ నమోదుపై ప్రజల్లోకి తీసుకెళ్లి సమన్వయంతో ప్రతిఒక్కరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శాస్త్రి,బోలా బసన్న,మదీస్,గిరీయ్య,అమీనాబాద్ కొండన్న,రవి,రంగస్వామి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ఆదోని అర్బన్,నవంబరు 9,ప్రభాతవార్త : పట్టణంలోని మిల్టన్ హైస్కూల్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల కలయిక శనివారం ఘనంగా జరిగింది. 1993-94పదవ తరగతి మిత్రులు ఎంతో ఆనందంగా వారి అధ్యాపకులతో కలిసి తమ చిననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల కలయిక ఎంతో ఆనందంగా ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులు రామాంజినేయులు రెడ్డి,టివిఎస్ మూర్తి,మోహన్‌రెడ్డి, అశోక్‌లను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా పోరుకు తరలి రాండి - సిపిఎం

సిపిఎం సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్

ఆత్మకూరు,నవంబర్09,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం తలపెట్టిన ప్రజాపోరు కార్యక్రమంలో బాగస్వామ్యం కావడంతో పాటు నవంబర్ 14న తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్, పట్టణ కార్యదర్శి ఎ.రణదీర్, మండల కార్యదర్శి ఎం.నరసింహనాయక్‌లు కోరారు. సిపిఎం ప్రజాపోరుకు సంబందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100రోజులు పూర్తయిన ఎక్కడి సమస్యలు అక్కడే అన్న రీతిలో దర్శనమిస్తున్నాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి ఎగబాకుతున్న పాలకులకు పట్టడం లేదన్నారు. రూ.6,072కోట్ల విద్యుత్ బారాన్ని ప్రజలపై వేసే ప్రయత్నం చేస్తాందోన్నారు. ఉచిత ఇసుక మాటేకానీ బంగారం కంటే విలువైనదిగా ఇసుక మారిందన్నారు. తల్లికి వందనాన్ని పక్కనపెట్టి తండ్రికి ఇంధనాన్ని ముందుకు తెచ్చి రాష్ట్రాన్ని మద్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చి ఆసాంఘిక శక్తుల పెరుగుదలకు కారణమవుతున్నారన్నారు. పనులు లేక దీనికి తోడు ఉపాధి పనులు కల్పించకపోవడంతో కుటుంబాలకు కుటుంబాలు ఖాళీ చేసి వలసలు వెళ్తూన్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని కోరుతూ 14దాకా అన్ని వార్డులలో ప్రచారం నిర్వహించి 14న ప్రజలతో పెద్ద ఎత్తున్న తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి.రామ్‌నాయక్, ఇస్మాయిల్, నాగేశ్వరరావు, జబివుల్లా, మహ్మద్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఆదోని,నవంబరు 9,ప్రభాతవార్త

పైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అఖండ అన్నారు. శనివారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో తరగతులు బాయ్‌కాట్ చేయడం జరిగింది. సెలవుదినాల్లో క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై తక్షణమే విద్యాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున, రసూల్,మల్లి,ఉల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాల కోసం ఉద్యమిద్దాం....

- సీపీఐ(ఎంఎల్) నాయకుల పిలుపు

ఆదోనిలీగల్, నవంబర్09, ప్రభాతవార్త; అమరవీరుల ఆశయాల కోసం ఉద్యమిద్దామని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు జి.వెంకప్ప పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం స్థానిక ఆదోని ఏపీటీఎఫ్ ఆఫీసులో అమరవీరులకు నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ సభకు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు అఖండ అధ్యక్షత వమించారు. ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు తిక్కస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు జి.వెంకప్ప మాట్లాడుతూ భూమి, భుక్తి, ఈ దేశ విముక్తి ల్యోంగా దోపిడీ, పీడనలేని సమాజం కోసం అర్థవలస-అర్థభూస్వామ్య వ్యవస్థను అంతం చేసి, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి వేలాది మంది విప్లవ యోధులు ప్రాణాలను అర్పించారన్నారు. వీరి అమరత్వం, వీరి త్యాగం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటుందన్నారు. ప్రజల కోసం నిలబడి చివరిదాకా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారన్నారు. వీరి పోరాట ఫలితంగా అరుణ పతాకం మరింత ఎరు పెక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు జగదీష్, నాగేంద్రప్ప, లింగప్ప, ఐఎఫ్‌టీయూ నాయకులు సౌరప్ప, రాయలసీమ మిల్ నాయకుడు కుమార్, పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున, డివిజన్ నాయకులు రసూల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సత్వర న్యాయం పొందాలి

- ఆదోని రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి పి.జె.సుధ

ఆదోనిలీగల్, నవంబర్09, ప్రభాతవార్త; ప్రతిఒక్కరూ సత్వర న్యాయం పొందడం ప్రాథమిక హక్కు అని ఆదోని రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి పి.జె.సుధ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని బసాపురం గ్రామంలో రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జాతీయ న్యాయ సహాయ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వమించారు. ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి పి.జె.సుధ మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ ఒక్కరూ న్యాయానికి దూరంగా ఉండకూడదన్నారు. మహిళలు మరియు పిల్లలు ఎస్సీ, ఎస్టీలు ఎలాంటి ఆదాయ పరిమితి లేకుండా ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చన్నారు. సంవత్సర ఆదాయం రూ.3 లక్షలు లోపు ఉన్న ప్రతిఒక్కరూ ఉచిత న్యాయ సహాయం పొందడానికి అర్హులని చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నల్లప్ప, సబ్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర, న్యాయవాదులు నవీన్‌కుమార్‌రెడ్డి, లోకేష్‌కుమార్, శివకుమార్‌స్వామి, జూనియర్ న్యాయవాదులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఐఎంఏ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

నంద్యాల టెక్కె, నవంబర్ 9, ప్రభాతవార్తః భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారత రత్న మౌలాన అబుల్ కలాం అజాద్ జన్మదినం పురస్కరించుకొని నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈనెల 11న అబుల్ కలాం జన్మదినోత్సవం సందర్భంగా నంద్యాల పట్టణం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు మౌలాన అబుల్ కలాం అజాద్ జీవితం-సందేశం అన్న అంశంపై తెలుగు, ఆంగ్ల బాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించి పోటీల్లో పాల్గొన్న 200 మంది విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్య క్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కార్యక్రమ కో-ఆర్డినేటర్ డా.జి.రవికృష్ణ, డా.ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డా. మధుసూధన్‌రావు, లయన్స్‌క్లబ్ నంద్యాల అధ్యక్షులు నిజాముద్దీన్‌లు మాట్లాడుతు తెలుగు, ఆంగ్ల భాషల్లో వేరు వేరుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు స్పెషల్ జ్యూరీ బహుమతులకు విజేతలను ఎంపిక చేసి 11వ తేది సోమవారం రోటరీ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో నిర్వహించే జాతీయ విద్యాదినోత్సవం కార్యక్రమంలో బహుమతులుగా దేశ నాయకుల పుస్తకాలు, జ్ఞాపికలు, బహుమతి, ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కోశాధికారి మామిళ్ళ నాగరాజు, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య, కళారాధాన యువజన విభాగం అధ్యక్షులు రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాల అమలు ఎక్కడ.. టిడిపి వాగ్దానాలు గాలికేనా..!

ఆలూరు,నవంబరు 9,ప్రభాతవార్త

సూపర్‌సిక్స్ పథకాల అమలు ఎక్కడ..టిడిపి వాగ్దానాలు గాలికేనా..అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్ రాదాకృష్ణ అన్నారు. సిపిఎం పార్టీ తలపెట్టిన ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా మండలంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కెపి నారాయణస్వామి ఆద్వర్యంలో జరిగిన ప్రజాపోరు ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ హాజరై అరికెర,కరిడిగుడ్డం,ముద్దనగేరి,కురుకుంద,హులేబీడు,తుమ్మలబీడు గ్రామాలలో వీదివీధిన తిరగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని,అందులో ఒక్క పెన్షన్ తప్ప ఏదీ అమలు చేయలేదన్నారు. గ్యాస్ సిలిండర్లు కూడా ఉచితమన్నారు. చాలామందికి డబ్బులు పడలేదన్నారు. అలాగే ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.15వేలు వేస్తామని చెప్పారని ఇంతవరకు వేయలేదన్నారు. రైతుభరోసా రూ.20వేలు కూడా అమలు చేయలేదన్నారు. ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో కరెంటు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఒకపక్క పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల వల్ల ఉపాధి లేక పేదలు అల్లాడుతుంటే ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడంలో చాలా విఫలమైందన్నారు. 18ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు ఇస్తామన్నారు. దాని మాటే ఎత్తడం లేదన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చాలా నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఇసుకను ఉచితంగా ఇవ్వాల్సిన ప్రభుత్వాలు దానిని కూడా వ్యాపారంగా చూస్తున్నాయన్నారు. ఇప్పటికే ధరల పెరుగుదలతో ఉపాధి సన్నగిల్లి ఆదాయాలు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై రూ.6072కోట్ల విద్యుత్ భారాన్ని ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపడం అమానుషమన్నారు. ఆలూరులో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. మండల కేంద్రంలో ఉర్దూ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రజాపోరు కార్యక్రమం ఈ నెల 8నుండి 13వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలకు వీధివీధి తిరుగుతూ ప్రజా సమస్యలను తెల్సుకుంటూ వచ్చిన సమస్యలన్నింటినీ కలిపి ఈ నెల 14న తహశీల్దార్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారన్నారు. మండల కార్యదర్శి షాకీర్,మండల నాయకులు కృష్ణ,విఠల్,అకీరా తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ అమలెక్కడ

- టీడీపీ వాగ్ధానాలు గాలికేనా... సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమం

**ఆలూర

గగనతలం నుండి శ్రీశైలం గంగమ్మ వడికి సి-ప్లేన్

: బోటింగ్ పాయింటు వద్ద మంత్రులు, ఏమ్మెల్యేలు ఘనస్వాగతం

: శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ముఖ్యమంత్రి

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్09,ప్రభాతవార్త

ఇల కైలాసంగా విరాజిల్లుతున్న శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం టూరిజం హబ్‌గా అబివృద్ధిబాట పట్టించే క్రమంలో ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు బృహత్తర సంకల్పంతో మల్లన్న భక్తుల సౌకర్యార్థం నూతనంగా గగనతలం నుండి శ్రీశైలం గంగమ్మ ఓడికి సి-ప్లేన్ సేవలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా శనివారంనాడు విజయవాడ ప్రకాశం బ్యారేజి పున్నమి ఘాట్ నుండి ప్రారంబించారు. ఈక్రమంలోనే ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు స్వయనా అక్కడి నుండి శ్రీశైలం మల్లన్న దర్శనార్థం సి-ప్లేన్‌లో గగనతలం నుండి శ్రీశైలం పాతళ గంగమ్మ వద్ద బోటింగ్ పాయింట్ వద్ద విజయవంతగా మధ్యాహ్నం రెండు గంటల సమయంకు ల్యాండు కావడం జరిగింది. అక్కడ ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్ధన్‌రెడ్డి,కందుల దుర్గేష్,ఆనం నారాయణరెడ్డి, నంద్యాల జిల్లా కలేక్టర్ రాజకుమారి గణియా,జాయింటు కలేక్టర్ సి.విష్ణుచరణ్,ఎస్పి ఆధి రాజ్‌సింగ్ రాణా,నంద్యాల

ఏంపి బైరెడ్డి శబరి,ఏమ్మేల్యేలు బుడ్డారాజశేఖర్‌రెడ్డి,గౌరు చరితారెడ్డి తదితరులు పుష్పగుచ్చలు అందజేసి ఘనస్వాగం పలికారు.తదుపరి శ్రీశైలం పాతళగంగలో సి-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అక్కడి నుండి పర్యాటకశాఖ నిర్వహిస్తున్న తీగమార్గన పైకి చేరుకోని రోడ్డు మార్గన కాన్వయ్ గుండా ప్రయాణం చేసి శ్రీశైలం ఆలయంకు చేరుకోవడం జరిగింది.ఆలయ సంప్రదాయ బద్దంగా ఆలయ రాజగోపురం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి,వేదమంత్రాలతో సా స్వామి వారి దర్శనార్థం అలయంలోకి దేవదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ, అధికారులు,అర్చకస్వాములు తీసుకు పోయారు. ఆలయంలో ప్రధమంగా రత్నగర్భగణపతిని సియం ముందుగా దర్శించుకున్నారు.అనంతరం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి దేవదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి,కమీషనర్ సత్యనారాయణా ముఖ్యమంత్రికి స్వామివారి శేషవస్త్రము లతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామి అమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యాటకశాఖ కార్యలం వద్ద ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంకు హజరుకావడం జరిగింది.సియం పర్యటన నేపథ్యంలో శ్రీశైలక్షేత్రం నలువైపుల నంద్యాల జిల్లా ఎస్పి ఆధిరాజ్ సింగ్ రాణా భద్రతను కట్టుదిట్టం చేసారు.విలేఖర్ల సమావేశ అనంతరం ముఖ్యమంత్రి తిరిగి నాలుగున్నర గంటలకు తిరిగి సి-ప్లేన్‌లో మంత్రి రామ్మోహన్‌నాయుడుతో కలసి తిరిగి విజయవాడకు తిరుగు ప్రయాణం కావడం జరిగింది.

కోడుమూరు తాలుకాకు దక్కని.. నామినేటెడ్ పదవులు

– సినియర్ల ఆశలు గల్లంతేనా..!

కోడుమూరు,నవంబర్ 9, ప్రభాతవార్త ః

కూటమి ప్రభుత్వం రెండవ సారి ప్రకటించిన నామినేటెడ్ పదవుల కేటాయింపులో కూడా .. కోడుమూరు తాలుకాకు నామినేటెడ్ పదవులు దక్కక పోవడంతో సినియర్ల ఆశలు గల్లంతయ్యే సంకేతాలు దరిదాపుగా ... స్పష్టం చేసినట్లేనన్నది స్పష్టం అవుతోంది. ఇప్పటి వరకు ప్రకటించిన నామినేటెడ్ పదవుల కేటాయింపులో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని తాలుకాలల్లో కూటమి పార్టీలైన తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీలల్లోని నేతలకు కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులను దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ పదవుల కేటాయింపులో మొదటి విడతల్లో కాక పోయినా .. కనీసం రెండో విడతలలో నైనా కోడుమూరు తాలుకాలోని నేతల పేర్లు ఉంటాయనే ఆశలతో ఎదురుచూసిన నేతల ఆశలకు కూటమి ప్రభుత్వం నీళ్లు జల్లిందని చెప్పవచ్చు. ఇలా రెండు విడతలల్లో కూడా కూటమి ప్రభుత్వం కోడుమూరు తాలుకా పేరును ప్రస్తావన తీసుకురాక పోవడంతో కూటమి పార్టీలల్లోని నేతలకు నిరాశ పర్చింది. ఎన్నికల ముందు గెలిపే అజెండగా ఎంచుకున్న తెలుగు దేశం పార్టీ అధిష్టానం మరో బిజెజి,జనసేన పార్టీల కలయికతో ఆ దశగా అడుగులు ముందుకు వేసుకుంటూ సాగిన ఎన్నికల కురుక్షేత్రంలో హోరా హోరీగా చేసిన పోరాటంలో లక్ష్యం సిద్ధించుకుంది. అయితే ఈ విజయోత్సవంలో కూటమి పార్టీలల్లోని నేతల శ్రమ కూడా ఎంతో ఉందనే చెప్పాలి. ఇలాంటి మిశ్రమ పోరాటంలో కూటమి పార్టీలోని సినయర్ నేతలు కోడుమూరు అసెంబ్లీ గడ్డపై పసుపు జెండాను ఎగుర వేయడమే ప్రధాన అజెండగా ఎంచుకోవడమే గాక గత 40 ఏళ్ల కలను సాకారం చేసుకునే దిశగా ప్రత్యర్థి పార్టీని చిత్తుగా ఓడించేందుకు శ్రమించిన వారున్నారు. అంతే గాక పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తూ ఎన్నికల చివర వరకు పార్టీ టిక్కెట్‌పై ఆశలు పెట్టుకున్న వారికి టిక్కెట్ దక్క లేని వారికి అధికారం రాగానే నామినేట్ పదవుల్లో న్యాయం చేసి గౌరవిస్తామని అధిష్టానం నుంచి హామీలు పొందిన వారున్నారనే విషయం తెలిసిందే. ఇది ఇలా ఉంటే ఇదే తాలుకాలోని సుధీర్ఘ రాజకీయ చరిత్ర కల్గిన కుటుంబంలో ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో రెండు స్థానాలను ఆశించిన ఇద్దరి నేతలకు అధిష్టానం ఒక్కరికే అవకాశం కల్పించిన విషయం కూడా తెలిసిందే. గత ఐదేళ్ల పాటు పని చేసి టిక్కెట్ కోసం ఆశపడిన మహిళా నేతకు అధికారం రాగానే తగిన గుర్తింపు ఇస్తామని కూడా ఎన్నికల ప్రచార సభల్లో అధినేత ప్రకటించిన విషయం తెలిసిందే. ఎన్నికలల్లో పోటీ చేసిన కూటమి అభ్యర్థుల విజయాల కోసం త్యాగాలు , పార్టీలో ఎంతో కాలం నుంచి పనిచేసిన వారి శ్రమను గుర్తించి వారందరికీ అధికారం రాగా కూటమి ప్రభుత్వంలో అరుదైన పదవులచ్చి వారి గౌరవాన్ని నిలబెట్టుకుంటామని కూటమి అధినేత నమ్మబలికన విషయాన్ని అందరూ విన్నవారే .. అయితే నేడు కూటమి ప్రభుత్వం మాత్రం చేసిన బాషలు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి నామినేటెడ్ పదవుల కేటాయింపులో కోడుమూరు తాలుకాకు కూటమి ప్రభుత్వం మొండి చేయి చూపిందని రాజకీయ అనుభవక్తలు వ్యక్త పరుస్తున్నారు.

సోషియల్ మీడియాపై.. అక్రమ కేసులు సరికాదు

నంద్యాల, నవ ంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి

వైసిపి సోషియల్ మీడియాపై అక్రమ కేసులు సరికాదని జిల్లా అదనపు యస్‌పి యుగందర్‌బాబుకు వైసిపి మాజీ యంయల్ఎలు గుంగులబ్రిజేంద్రనాదరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, శిల్పా చక్రపానిరెడ్డి మాజీ యంపి పోచాబ్రహ్మనందవరెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాకు బాష,మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తదితరులు కలిపి అదనపు యస్‌పికి వినతి పత్రము ఇచ్చారు.

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం

కర్నూలు అర్బన్, నవంబర్ 9, ప్రభాతవార్తః

ప్రత్యే క ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల ప్రత్యే క ఓటరు నమోదుకై సమ్మరీ రివిజన్ 2025కు సంబంధించి పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం కల్లూరు మండలంలో 138 పోలింగ్ స్టేషన్లను రిటర్నింగ్ అఫీసరు మరియు జిల్లా సంయుక్తాధికారి బి నవ్య సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని అలాగే డూప్లికేట్స్, డెత్ కేసులు ఏమైనా ఉంటే ఫారం7 అప్లికేషన్ ద్వారా సరిచేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కల్లూరు తహశీల్దార్ కే ఆంజనేయులు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు, ఎన్నికల డిప్యూటి తహశీల్దార్ అనురాధ,ఆర్ఐ రాజేంద్రప్రసాద్, సూపర్‌వైజర్లు కోటేశ్వర్‌రావు, నాగమద్దయ్య, శ్రీనివాసులు, రామాంజనేయులు, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామసేవకులు, బూత్ అఫీసర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికై హిందీ పండిట్ ఖాజాబేగ్

– శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల బృందం

వెల్దుర్తి,నవంబర్9,ప్రభాతవార్త

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డుకు వెల్దుర్తి మండలం ఎస్.బోయినపల్లి హైస్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న హిందీ ఉపాధ్యాయుడు ఎం.ఖాజాబేగ్ ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారుల ద్వార శనివారం తెలిసింది.వెల్దుర్తి పట్టణానికి చెందిన ఇతను హిందీ పట్ల మక్కువతో చిన్ననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతూ తాను చదువుకున్న పాఠశాలలోనే హిందీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ బదిలీల్లో భాగంగా క్రిష్ణగిరి మండలంలో పనిచేశాడు.తిరిగి వెల్దుర్తి మండలంలో తాను చదువుకున్న వెల్దుర్తి బాలుర ఉన్నతపాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ విద్యార్థులతో గురూజీ అని పిలిపించుకున్నాడు.ప్రస్తుతం ఎస్.బోయినపల్లి హైస్కూల్‌లో విధులు నిర్వహిస్తూ గ్రామపెద్దల మన్ననలు పొందాడు.విద్యార్థులు క్రమశిక్షణగా మెలగాలి,పెద్దలు,గురువుల పట్ల ఎలా ఉండాలో నేర్పేందుకు అనుక్షణం తపన పడుతూనే ఉన్నాడు.వారికి భవిష్యత్‌లో వచ్చే కష్టాలను గట్టెక్కాలంటే చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని విదాయర్థులకు బోధించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకోబోతున్న వెల్దుర్తి మండలంలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు ఎం.ఖాజాబేగ్‌కు ప్రముఖ పారిశ్రామికవేత్త తిరివీధి సాయిప్రసాద్, హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహా నాయుడు,సర్వెంట్స్ ఆఫ్ సొసైటీ అధ్యక్షులు ప్రశాంత్‌కుమార్‌తో పాటు కుటుంబసభ్యులు,ఉపాధ్యాయుల బృందం ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

గూడూరులో శ్రమదానం చేసిన స్ఫూర్తి యూత్

గూడూరు,నవంబర్ 9, ప్రభాతవార్త ః గూడూరు నగర పంచాయతీలో శనివారం స్ఫూర్తి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక పాత బస్టాండులో దివాలి సందర్భంగా నెహ్రూయువ కేంద్రం కర్నూలు వారి సహకారంతో సంతమార్కెట్,ఆసుపత్రి ప్రాంతాలల్లో శ్రమదాన కార్యక్రమాలను చేపట్టారు. ఆయా కాలనీలల్లో పేరుకు పోయిన చెత్త చెదారంను తొలగించి వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర డిసిఓ రాహుల్,స్ఫూర్తి యూత్ సభ్యులు తేజ,ప్రవీణ్,గిడ్డయ్య,రవి విజయ్‌రత్నం తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహితంగా ముఖ్యమంత్రి ప్రెస్‌మీట్ ప్రాంగణ

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్09,ప్రభాతవార్త

ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు శనివారంనాడు విజయవాడ పున్నమి ఘాట్ నుండి శ్రీశైలంకు సి-ప్లేన్ సేవలను ప్రారంబించారు. ఈక్రమం లోనే ఆయన శ్రీశైలంకు సి-ప్లేన్‌లో ప్రయాణం చేసి శ్రీశైలం పాతళగంగ నుండి పర్యాటకశాఖ నిర్వహిస్తున్న తీగమార్గం గుండా పైకి రాబడం జరిగింది.అనంతరం ఆయన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను దర్శించుకున్నారు.తదుపరి పర్యటకశాఖ కార్యలం వద్ద ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశం వద్దకు చేరుకోవడం జరిగింది.ఈక్రమంలోనే ప్రకృతి పట్ల..,పర్యావరణం పట్ల అధిక ప్రాధాన్యత ఇచ్చే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నిర్వహించిన పాత్రికేయుల సమావేశ ప్రాంగణం పర్యావరణహితానికి వేదిక అయింది.ఈ ప్రాంతంలో సీతాఫలం,నేరేడు, మేడి, గన్నేరు,చేట్లను అలాగే ఉంచి ముఖ్యమంత్రి కార్యక్రమం నిమిత్తం ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.గత ప్రభుత్వ హయంలో భూమిపై చేట్లను కొట్టివేసే సంస్కృతిని పాటించడం జరిగింది.కాని నేటి సమావేశ ప్రాంతంలోనే ఈ చెట్లను ఉంచడం ఆహ్లాదకరంగా వాతావరణం ఉండడం జరిగింది.ఈ విషయాన్ని గమనించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేట్లను తోలగించకుండా ప్రకృతిహితంగా సమావేశా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాడానికి చోరవచూపిన జిల్లా కలేక్టర్ రాజకుమారి గణియాను,జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న దర్శించుకున్న యంపి

నంద్యాల, నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి శ్రీశైలం భ్రమరాంభ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. శనివారము రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పర్యటన సందర ్భముగా యంపి ఉదయమే శ్రీశైలం చేరుకున్నారు. అక్కడ ఉదయం కాలం దర్శణము చేసుకున్నారు.అక్కడి అలయంలో కార్తీ ద్వీపాలను యంపి వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు శ్రీశైలం శనగల బసవన్న (నంది విగ్రహం) చెవిలో చెప్పుకున్నట్లు చెప్పారు. స్వామి అమ్మవారు దర్శనము అనంత రము అలయ అదికారులు వేద పండితులు అలయ మర్యాదలతో శేష వస్త్రంతో సన్మానం చేసి స్వామి అమ్మవార్ల పటం అబిషేకము లడ్డు అందించి అశీర్వదించారు.

శరవేగంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

చాగలమర్రి,నవంబర్ 9,ప్రభాతవార్త:

మండల కేంద్రమైన చాగలమర్రి లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మురంగా చేపట్టారు. శనివారం పట్టణంలోని ఎస్సీ కాలనీలో మరియు చెంచుగూడెం కాలనీలో, కోలూరు రస్తాలోని భవాని నగర్‌లో టిడిపి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యాక్షుడు ఎం.ఎస్.అన్సర్‌బాష సూనల మేరకు నాలుగో ఎం.పి.టిఇ.సి. ఇంచార్జ్ జెట్టి నాగరాజు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శరవేగంగా జరుపుతున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఆళ్ళగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు సభ్యత్వవ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు., టిడిపి పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల రూ.5 లక్షలు ప్రమాద భీమా ఉంటుందన్నారు. ఏపార్టీ అమలు చేయని విధానం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యకర్తలకు ఎటువంటి నష్టం జరగకుండా భీమా తీసుకోరావడం వలన సి.యం.చంద్రబాబునాయుడు అమలు పరుస్తున్న సంక్షేమాలతో ఎంతో ఉత్సాహంగా ప్రతి ఒక్కరు సభ్యత్వం కార్యక్రమం తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు కూడా సభ్యత్వం తీసుకోవడానికి స్వచ్ఛంధంగా ముందుకు వస్తున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వ్చిన వవెంటనే రాష్ట్రంలో అభివృద్ధి అంటే ఏమిటో చంద్రబాబు చూపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మౌలాలి, ఎస్.ఎం.సి.చైర్మన్ జల్సా గౌస్, వైస్ చైర్మన్ రామలక్ష్మమ్మ, అనీఫ్, అజీమ్, గఫార్, బజాజ్ షోరూం యజమాని ఫారూక్,జెట్టికుమార్, రియాజ్‌దాదా, బీడిబాష, బారిక్‌చామలల్, టైలర్ ఖాదర్,రాజేష్‌జోసెఫ్,ప్రకాష్‌జెట్టి, సాయి నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయం

నంద్యాల,హాస్పటల్,నంవబర్ 9,ప్రభాతవార్త:

రాష్ట్రంలోని కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్ తెలిపారు. శనివారం నియోజకవర్గంలోని గోస్పాడు పార్టీ కార్యాలయం నందు జరిగిన సభ్యత్వాల నమోదు కార్యక్రమానికి హాజరై ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతు నిరంతరం కార్యకర్తల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచిస్తాడని, అందులో భాగంగానే ప్రతి కార్యకర్త రూ.100 లతో సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల ఇన్స్యూరెన్స్ తో పాటు పలు సంక్షేమ పథకాలు వర్తిస్తాయని, కావున టిడిప ప్రతి కార్యకర్త కుటుంబ సభ్యులకు కూడా సభ్యత్వం తీసుకోవాలని, ముమ్మురంగా సభ్యత్వాలు చేయించాలని ఆయన తెలిపారు. టిడిపిలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు వెతుకుంటు వస్తాయన్నారు,. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి, ఉశేని, జిన్ను శ్రీనువాసరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్నిరకాల పంటల ఉత్పత్తుల క్రయ విక్రయాలు ప్రతిరోజు

కర్నూలు అర్బన్, నవంబర్ 9, ప్రభాతవార్తః

కర్నూలు వ్యవసాయమార్కెట్ నందు ప్రతిరోజు అన్నిరకాల పంట ఉత్పత్తులపై క్రయ విక్రయాలు జరుపబడునని మార్కెట్‌యార్డు ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్ జయలక్ష్మీ తెలిపారు. జంబోషెడ్‌లో ఉల్లిగడ్డలు, కందుల షెడ్డు, ఏసి షేడ్లు నందు మాత్రమే దించుకోవాలి. ఒకవేళ ఉల్లిగడ్డలు అధికంగా వచ్చినచో మాధవచారి షెడ్డు నందు ఉల్లిగడ్డలు దించుకోవాలి. మిగతా పంట ఉత్పత్తులు పాత మార్కెట్‌యార్డు నందు మాత్రమే దించుకోవాలని మార్కెట్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సోదరులు తమ పంట ఉత్పత్తులను గ్రేడింగ్ చేసుకొని వచ్చిన యేడల మార్కెట్ నందు మంచిధర లభించునని రైతులు ఈవిషయాన్ని గ్రహించగలరు. పంట ఉత్పత్తులు మార్కెట్‌యార్డుకు తీసుకువచ్చే సమయం రాత్రి 12 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు మాత్రమే రైతులు తీసుకువచ్చిన పంట ఉత్పత్తుల వాహనాలు లోపలికి అనుమతించబడును.

డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు కౌసల్యదేవికి ఉత్తమ అధ్యాపక ఉర్దూ అవార్డు

బనగానపల్లె, నవంబర్9, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉర్దూ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న కౌసల్యదేవికి ఉత్తమ అధ్యాపక ఉర్దూ అవార్డు ప్రదానం చేయడమైంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న కౌసల్యదేవికి శనివారం కరువానే ఉర్దూ నంద్యాల సంస్థ వారు ఉర్దూ సాహిత్యంలో నిష్ణాతులైన వారికి ఉర్దూ రతన్ అవార్డు ప్రదానం చేయడమైందని ఆమె తెలిపారు. శనివారం నంద్యాల ఉర్దూ సాహిత్య కమిటీ కరువాన్ ఏ ఉర్దూ ఆధ్వర ్యంలో నందా ్యాలలోని నేషనల్ పీజీ కళాశాలలో నిర్వహించిన ఉర్దూ డే కార్యక్రమంలో కరువానే ఉర్దూ చీఫ్ ప్యాటన్ డాక్టర్ ఎస్.ఎం.డి.నౌమన్ అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్ పాల్గొన్న కార్యక్రమంలో ఆమెకు అవార్డును ప్రదానం చేయడం జరిగిందని తెలిపారు. అవార్డు అందుకున్న సందర్భంగా కౌసల్యదేవికి అభినందనలు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ అబ్దుల్ సమద్, ఉర్దూ డిప్యూటీ విదా ్యధికారి అసంద్దీన్, ఇమామ్‌ల సంఘం అధ్యక్షులు హఫీజ్ అహమ్మద్ బాషా సిద్దిఖీ, కౌన్సిలర్ ఎస్.ఎం.డి.తమీమ్, కో ఆపరేషన్ మెంబర్ సయ్యద్ సలాముల్లా తదితర కవులు ఉర్దూ సాహిత్య ప్రియులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు అభినందనలు

కర్నూలు హాస్పిటల్, నవంబర్ 9, ప్రభాతవార్తః

తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక నాయకుడిగా పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లును ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడు కుడా చైర్మన్‌గా నియమించడం జరిగింది. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు యాదవ్, నంద్యాల నాగేంద్ర, వంశీదర్‌రెడ్డి, ఎస్ అబ్బాస్, పేరపోగు రాజు, ఆదాం, షేక్షావలి మొదలగువారు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ బాలుర సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

ఆదోని,నవంబరు 9,ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ బాలుర సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని శనివారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ మెనూప్రకారం భోజనం అందిస్తున్నారా..లేదా,తాగునీటి వసతి,వసతి గృహంలో మౌలిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైన సమస్యలు ఉంటే నేరుగా నా దగ్గరికి వచ్చి సమస్యలను తెలుపవచ్చున్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

చోరీ కేసులు నిందితులు అరెస్టు

కోవెలకుంట్ల,నవంబరు 9,ప్రభాతవార్త

మండల పరిదిలోని కంపమల్ల గ్రామానికిచెందిన ఇద్దరు దొంగులు పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇల్లకు వేసి తాళాలను పగులగొట్ల దొంగతనము చేస్తుండగా పట్టుబడ్డారని సిఐ హనుమంతనాయక్ చెప్పారు.అయన తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల మండలం కంపమల్ల గ్రామానిక చెందిన శ్రీరాములవిజయబాస్కరు, శ్రీరాముల మౌలాలి ఇద్దరి కలిపి గ్రామంలో కూలీలు తమ పనులకు వెల్లిన పిదప తాళ్లం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి వాటి తాళాలను పగుట గొట్టి వరుసగా దొంగతనాలు చేశారని చెప్పారు.అలాగే దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో ఒక ఇంట్లో కూడా దొంగతము చేశారని చెప్పారు. వీరిని శనివారము అరెస్టు చేసి వారి వద్దనుండి బంగారు 3.5తులాలు, నగదు రూ 65000 కాళ్లపట్టీలు 5జతలు వాటిన బరువు 36.16తులాలు ఒక యల్‌విడి టీవి మొత్తం విలువ రూ 400000 ఉంటాయని చెప్పారు. వీరిద్దరిని శనివారము అరెస్టు చేసి కోర్టులో హజరు పరచామని సిఐ చెప్పారు.ఈకార్యక్రమంలో యస్ఐ మల్లికార్జునరెడ్డి హెడ్ కానిస్టేబుల్ నాసర్‌వలి కానిస్టేబుల్స్ మాలిక్, వెంకట్‌నాయక్ మదనగోపాల సుధీర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఆర్‌టీసీ బస్సు ద్విచక్రవాహన డీ.. వ్యక్తి మృతి

గోనెగండ్ల, నవంబరు, 9,ప్రభాతవార్త

గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్ రోడ్డులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బెళగల్ మండలం యనగండ్ల గ్రామానికి చెందిన తెలుగు వెంకటేష్(49) మృతి చెందినట్లు సీఐ గంగాధర్ తెలిపారు.పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు బెళగల్ మండలం యనగండ్ల గ్రామానికి చెందిన తెలుగు వెంకటేష్‌కు భార్య అంజినమ్మ,ఇద్దరు కుతూళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.కూలీ పని చేసి జీవితం సాగించే కుటుంబం.అయితే గురువారం రాత్రి తన స్వగ్రామమైన యనగండ్లకు వెళ్లి అక్కడ తన కుటుంబ పనులు ముగించుకోని శనివారం ఉదయం యనగండ్ల నుంచి కోటకొండకు తన ద్విచక్రవాహనం (ఏపీ21సీజే5195)పై బయలు దేరాడు.అయితే గోనెగండ్ల మండలం గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్ రోడ్డు దగ్గర అడ్డదాని వెంట వెళితే కోటకొండ గ్రామం దగ్గర అవుతుందనే ఉద్దేశ్యంతో గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్ రోడ్డు దాటుతుండగా

ఎమ్మిగనూరు ఆర్‌టీసీ డీపోకు చెందిన బస్సు(ఏపీ 21 జెడ్ 0564) అతి వేగంగా అజాగ్రత్తగా వచ్చి తెలుగు వె